# న్యూజెర్సీ లో ఘనం గా జరిగిన తెలుగు కళా సమితి వారి

# వేసవి వన భోజనాలు

న్యూజెర్సీ తెలుగు కళా సమితి వేసవి వన భోజనాలు, ఆదివారం, జులై 31వ తేదిన న్యూజెర్సీ రాష్ట్రం, సేరెవిల్లే పట్టణంలోని బర్క్స్ పార్క్ లో చక్కని ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది పైగా ప్రవాసాంధ్రులు, యువతీ, యువకులు, మహిళలు, పెద్దలు, పిల్లలు ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. తెలుగు కళా సమితి అధ్యక్షుడు శ్రీ మధు రాచకుళ్ళ వన భోజనాలకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి స్వాగతం పలికారు.

తెలుగు కళా సమితి అధ్యక్షులు శ్రీ మధు రాచకుళ్ళ మాట్లాడుతూ ఈ పిక్నిక్, దైనందిన జీవితంలో ఎదురయ్యే చిరాకులు, పరాకులకు దూరంగా అందరూ కలిసి వేడుక చేసుకోవడం వల్ల ఒత్తిళ్ళు, వేదనలు తీరతాయని, సభ్యుల మధ్య స్నేహాన్ని, సమైక్యతను పెంపొందిస్తాయని, పరస్పరం ఆహార పదార్థాలు పంచుకు తినడంవల్ల భిన్న రుచులు అనుభూతికి వస్తాయని తెలియచేశారు. తెలుగు కళా సమితి కార్యవర్గం లోని సభ్యులందరూ సమిష్టి గా పని చేయటం వల్లనే ఇంతటి కార్యక్రమం నిర్వహించగలిగామని అన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన అంతర్జాతీయ పేరడీ రివర్స్ గేర్ గాయకుడు గురుస్వామి పాటలను రివర్స్‌లో పాడి, తనదైన శైలిలో హాస్యాన్ని, మిమిక్రీ ని మేళవించి అందర్నీ అలరించారు. అనేక సినిమా పాటలకు పేరడీ కట్టి అదే పాటని చాల రకాలుగా వినిపించారు. 'నెల్లూరి నెఱజాణా...నే కుంకుమల్లే మారిపోనా..' పాటను హరిదాసు, బుర్రకథ, ఉగ్గుకథ, తెలుగు పద్యం రూపంలో పాడి ప్రాచీన నవీన సంగీత మాధ్యమాలను వివరించి వినిపించడంతో సభా ప్రాంగణమంతా చప్పట్లతో మారుమోగింది. కమ్యూనిటీ కార్యదర్శి శ్రీమతి శ్రీదేవి పులిపాక ఈ హాస్యభరిత

కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ దాము గేదెల గారు ఈ కార్యక్రమాన్ని స్పాన్సర్ చేసారు.

ప్రముఖ పిడియాట్రిషియన్ డాక్టర్ విజయ నిమ్మ, మారుతున్న జీవనశైలికి అనుగుణంగా మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించి, సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే అద్భుతమైన సాధనం యోగా అని, దైనందిన జీవనం లో యోగ ను ఒక భాగం గా చేసుకోవలసిందిగా ప్రతి ఒక్కరి కి విజ్ఞప్తి చేశారు. తెలుగు కళా సమితి ఉపాధ్యక్షురాలు శ్రీమతి అనూరాధ దాసరి తాను స్వయంగా ఒక పాట పాడి, అక్కడకు వచ్చిన చిన్నారులతో పాటలు పాడించారు. తేనెటీగల పెంపకం - జీవన విధానం మీద ఏర్పాటు చేసిన ప్రదర్శన చిన్నపిల్లలకు ప్రత్యేక ఆకర్షణ గ నిలిచింది. శ్రీ రవి కామరసు నిర్వహించిన మ్యూజిక్ తంబోల కార్యక్రమంలో సుమారు 2oo మందికి పైగా పాల్గొని రక్తి కట్టించారు.

ప్రముఖ సంఘ సేవకురాలు శ్రీమతి లక్ష్మి పాత్రుని స్వయంగా ఉప్మా, పులిహోర, అన్నం అక్కడికక్కడే వండిపెట్టారు. శ్రీమతి చిత్ర సుంకు చేసిన భేల్ మిక్స్, శ్రీమతి బిందు యలమంచిలి తయారు చేసిన స్పెషల్ టీ , శ్రీమతి శ్రీదేవి పులిపాక చేసిన మజ్జిగ, అందరికి ఇష్టమయింది. శ్రీమతి ప్రతిభ ఇసుకపల్లి, శ్రీమతి ధనలక్ష్మి రాచకుళ్ళ, శ్రీమతి వరలక్ష్మి అన్నదానం, నాగేశ్వరి చెరువు, బసవలక్ష్మి కాటేపల్లి, జలజ గొల్ల , శ్రీమతి ఇందిరా & గోపి సముద్రాల దంపతులు తదితరులు వంట వ్యవహారాలలో సహాయం చేసారు. శ్రీ మూర్తి మంచికంటి గారు సుమారు 150 మొక్కజొన్న కండెలు గ్రిల్ మీద కాల్చి అందరికి ఇచ్చారు. శ్రీ అన్నాజీ వడ్లమాని, శ్రీ రాఘవ పొన్నలూరి, శ్రీ మల్లేష్ సింగతి , శ్రీ సుమంత్ ఆస్థాన, శ్రీ మీరయ్య ఈటిగుంట , శ్రీ ప్రభాకర్ కాటేపల్లి , శ్రీ జయ మంద , రఘు , ఆదిత్య రాచకుళ్ళ, శ్రీ మధుకర్ రెడ్డి తదితరులు వివిధ రెస్టారెంట్లనుండి పార్క్ వద్దకు ఆహార పదార్థాలను తరలించారు

ఉపాధ్యక్షురాలు శ్రీమతి అనూరాధ దాసరి స్పాన్సర్లు మరియు వెండర్ స్టాల్స్ వ్యవహారాలను పర్యవేక్షించారు. కమ్యూనిటీ కార్యదర్శి శ్రీమతి శ్రీదేవి పులిపాక మరియు  కల్చరల్ కార్యదర్శి శ్రీమతి బిందు యలమంచిలి పిక్నిక్ ప్లానింగ్ చేయగా, కార్యదర్శి శ్రీ రవి కృష్ణ అన్నదానం మీడియా మరియు కావలసిన వస్తువుల కొనుగోలు వ్యవహారాలను పర్యవేక్షించారు. కోశాధికారి శ్రీ శ్రీనివాస్ చెరువు ఆడియో మరియు బ్యానర్స్ వ్యవహారాలను పర్యవేక్షించారు. మెంబర్ షిప్  కార్యదర్శి  శ్రీమతి జ్యోతి కామరసు గారు, శ్రీమతి కళ్యాణి దంపతుల సహాయంతో కొత్త సభ్యుల రిజిస్ట్రేషన్లు, అడ్రస్ అప్‌డేట్ వ్యవహారాలను పర్యవేక్షించారు.  యువజన కార్యదర్శి  శ్రీమతి సుధా దేవులపల్లి వ్యక్తిగత కారణాలతో హాజరు కాలేక పోయినా కూడా ఫుడ్ స్పాన్సరింగ్, వాలంటీర్లు విషయాలలో ఇతోధిక సహాయం చేసారు. ఇటి కార్యదర్శి శ్రీ నాగ మహేందర్ వెలిశాల మొత్తం భోజన ఏర్పాట్లు మరియు వాలంటీర్లు విషయాలను పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమానికి వివిధ తెలుగు సంఘాల  ప్రతినిధులు  శ్రీ రఘు శంకరమంచి(Sai Datta Peetham), శ్రీ శ్రీనివాస్ గనగోని(TTA), శ్రీమతి అరుణ & సూర్య గంటి దంపతులు (NATS),  శ్రీ విద్యా గారపాటి(TANA), శ్రీ శంకరరావు పోలేపల్లి(HELP Foundation), శ్రీ సుబ్బారావు సన్నిధి(Vasavi Association), శ్రీమతి ఉషా చింతా(NATA), శ్రీ కృష్ణ కొత్త(TPF), శ్రీ రాజా కసుకుర్తి(TANA), శ్రీ శ్రీనివాస్ ఒరుగంటి(TANA),  శ్రీ శ్రీధర్ చిల్లర (Mana TV), శ్రీ రవి దన్నపునేని(NJ Telangana Association), శ్రీ శ్రీనాధ్  కోనంకి (TANA), శ్రీ  సంతోష్(ATA),  శ్రీ విలాస్ జంబుల(ATA),  శ్రీ నరసింహ పెరుక(TTA), శ్రీ  విజయ భాస్కర్(TTA), శ్రీ వంశీకృష్ణ వెనిగళ్ల(NATS), శ్రీ చంద్ర కొణిదెల(NATS), శ్రీ కిరణ్ చాగర్లమూడి(TPF), శ్రీ మధు అన్నా (GSKI), శ్రీ వెంకట్ శ్రీరామ్(Om Sai Balaji Temple),  పూర్వపు తెలుగు కళా సమితి అధ్యక్షులు మరియు ప్రతినిధులు  శ్రీమతి భారతి& మూర్తి భావరాజు దంపతులు, శ్రీ రాజారావు బండారు, శ్రీ హరి ఎప్పనాపల్లి, శ్రీ సత్యం శ్రీకొండ, శ్రీ దాము గేదెల, శ్రీ  ఆనంద్ పాలూరి, శ్రీమతి మంజు భార్గవ& మోహన్ దంపతులు, శ్రీ సుధాకర్ ఉప్పల, శ్రీమతి దశిక శ్యామల &

రావు దంపతులు, శ్రీ సత్యనారాయణ మూర్తి  తమ్మినీడి, కౌంటీ కమిషనర్ స్మిత్ ,  శ్రీమతి శాంతి నగ్రా(NJ Transit Board) తదితరులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కష్ట పడిన వాలంటీర్స్ కు, స్పాన్సర్లు న్యూయార్క్ లైఫ్ , శ్రీ కృష్ణ రాణి, శ్రీ సత్యం శ్రీకొండ ,శ్రీమతి ప్రతిభ ఇసుకపల్లి, శ్రీ రవి ఇల్లెందుల , Dream Decorz, సెయింట్ మార్టినస్ మెడికల్ యూనివర్సిటీ గారికి  తెలుగు కళా సమితి కార్యవర్గం ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమాన్ని చిత్రీకరించిన  మీడియా ప్రతినిధులు శ్రీ ఉజ్వల్ గారికి, శ్రీ విలాస్ జంబుల గారికి , శ్రీ సింహ గారికి, శ్రీ కృష్ణ గారికి, శ్రీ సుందర్ గారికి తెలుగు కళా సమితి కార్యవర్గం  కృతజ్ఞతలు తెలియచేశారు.

వేసవి కాలం అయినప్పటికీ ఎత్తైన చెట్ల మధ్య,  స్వచ్ఛమైన గాలిని, అచ్చమైన పచ్చదనాన్ని  ఆస్వాదిస్తూ,  చిరకాల మిత్రులతో సంతోషాన్ని పంచుకుంటూ తెలుగు కళా సమితి సభ్యులు సందడి చేశారు. ఘుమఘుమలాడే తెలుగు సాంప్రదాయ విందు భోజనాలతో      వన భోజన కార్యక్రమం ఆహ్లాదకరంగా కొనసాగింది. ఈ వన భోజనాలకు హాజరైన కొందరు తమ తమ ఇళ్లలో తయారు చేసుకొని వచ్చిన వివిధ రకాల ఆహార పదార్థాలను ఇతరులకు కూడా పంచిపెట్టి, ఇతరుల పదార్థాలను తాము ఆస్వాదించి తినడంతో పిక్నిక్ మొత్తం రసవత్తరంగా మారింది.


తెలుగు కళా సమితి












సుస్వాగతం
తెలుగు కళా సమితి

సుస్వాగతం
తెలుగు కళా సమితి


తెలుగు కళా సమితి
Fine Arts Society
Summer Picnic
భోజనాలు